క్లుప్తంగా

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

ఇంద్రవెల్లి: ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్(బి) జైత్రంతండా గ్రామంలో శుక్రవారం జగదాంబ,సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా యజ్ఞం, ప్రత్యేక పూజలు చేపట్టారు. కైలాస్‌టెకిడి గ్రామానికి చెందిన లింబాజీ మహరాజ్, అందునాయక్‌తండాకు చెందిన రాంసింగ్‌బాబాల ఆధ్వర్యంలో బోగ్‌బండార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుకబాయి పర్సురాం రాథోడ్, గ్రామ పెద్ద జాదవ్ సోపజినాయక్, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

తలమడుగు: గ్రామాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుచులాపూర్‌లో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి దూద్‌రామ్ రాథోడ్, సర్పంచ్ ప్రభ, దేవ్‌రావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువులతో ఆదాయం



ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ

ఉట్నూర్‌రూరల్: పాడి పశువులతో రైతులకు అదనపు ఆదాయం వస్తుందని వైస్ ఎంపీపీ బాలాజీ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్యాంపూర్‌లో పశువైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పాడి పశువులు కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పశువులతో లాభం వస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లిక, ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మోదీ ఫ్లెక్సీలు ఏర్పాటు

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని అన్ని చౌకధరల దుకాణాల వద్ద బీజేపీ నాయకులు మోదీ ఫెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కరోనా కష్టకాలం నుంచి ఇప్పటి వరకు భారతదేశంలో అందరికి ఉచిత బియ్యం, వ్యాక్సిన్ అందించిన మోదీకి కృతజ్ఞతగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్, నియోజక వర్గ కన్వీనర్ నరేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రమేశ్, వాసు, శ్రీకాంత్, హరిప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



హోమంలో పాల్గొన్న భక్తులు

తలమడుగు: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో శుక్రవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య యజ్ఞం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మొదటి రోజు కొత్తూర్, డోర్లి, ఝరి, రుయ్యాడి గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తిరుపతి రెడ్డి, శ్రీకాంత్, గ్రామస్తులు కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పద్మకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల ముందస్తు అరెస్ట్

ఇంద్రవెల్లి: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఐకేపీ వీవోఏల మహాధర్నాకు వెళ్లకుండా శుక్రవారం ఇంద్రవెల్లి మండల వీవోఏలను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వీవోఏల అసోసియేషన్ అధ్యక్షుడు కొట్నాక్ భారిక్‌రావ్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి, మాట తప్పిందని ఆరోపించారు. అరెస్టులతో తమ ఉద్యమం ఆగదన్నారు. ఇందులో మండల అధ్యక్షుడు షేక్ ఫెరోజ్, వీవోఏలు జైస్వాల్ వినోద్, జుగ్నాక్ రాందాస్, చంద్రకాంత్, జానకి, రాజమణి, అర్జున్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఇంద్రవెల్లి: గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడగామ్ పరిధిలోని జెండగూడ గ్రామంలో పర్యటించారు. రోడ్లు, చెక్‌డ్యామ్ కారణంగా మునిగిన కల్వర్టు, తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా.. కనీస సౌకర్యాలు లేవన్నారు. జెండగూడ వద్ద కల్వర్టు నిర్మించి, రవాణా సమస్య లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ గోవింద్‌రావ్, మధుకర్, జుగ్నాక్ భరత్, ముఖడే ఉత్తం, భగవంత్‌రావ్, రాధాబాయి, కల్యాణి, లక్ష్మీ, పోచుబాయి, భీంరావ్ పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న దొంగలు

- వ్యవసాయ, సోలార్ పరికరాలు మాయం
- విద్యుత్ స్టార్టర్లు ధ్వంసం
- వరుస దొంగతనాలతో అన్నదాతల ఆందోళన

సిరికొండ: విత్తనం విత్తినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు రైతులకు కష్టాలు తప్పడం లేదు. అడవి జంతువుల భారీ నుంచి జంతువులను కాపాడుకునేందుకు రైతులు ఏర్పాటు చేసిన సోలార్ బ్యాటరీలు, ఇన్వెటర్లు, వ్యవసాయ పరికరాలు, విద్యుత్ మోటర్లు, పైపులు, డ్రిప్ సామగ్రిని దొంగలు రాత్రికి రాత్రికే మాయం చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో దొంగలు రెచ్చిపోతున్నారు. దీంతో రైతులకు కంటిమీద కునుకు ఉండడం లేదు.

పంటను కాపాడుకునేందుకు..

గత వర్షకాలంలో వేసిన పంటలు నీట మునిగి దిగుబడి అంతంతా మాత్రమే రావడంతో రైతన్నలు యాసంగి పంటలపైనే ఆశలు పెట్టుకున్నారు. కానీ పంటలు కాపాడుకునేందుకు రైతులకు కత్తిమీద సాముల మారింది. అడవి జంతువులు, పందులు, కోతుల భారి నుంచి పంటలను రక్షించుకోవడానికి అప్పు చేసి సోలార్ బ్యాటరీలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అలాగే నీటి తడులు అందించేందుకు పైపులు, స్ప్రింకర్లులు ఏర్పాటు చేసుకున్నారు. అయితే రాత్రి సమయంలో దొంగలు వ్యవసాయ పరికరాలను ఎత్తుకెళ్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

వరుస దొంగతనాలు..


- గత కొన్ని నెలల నుంచి మండలంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. మండల కేంద్రానికి చెందిన కొండాపూర్ శివారులో విద్యుత్ మోటార్లు, స్టార్టర్లను అక్కడే ధ్వంసం చేసి, వైర్లను ఎత్తుకెళ్లారు.
- సిరికొండ శివారులో 30 స్ప్రింకర్లను దొంగలు దొంగలించారు.
- మండలంలోని సోన్‌పెల్లి గ్రామంలో సోన్‌కాంబ్లే రామారావుకు చెందిన సోలార్ బ్యాటరీ, ఇన్వెటర్లు ఎత్తుకెళ్లారు. ఉదయం వెళ్లి చూసేసరికి సోలార్ బ్యాటరీ లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.



సోన్‌పెల్లిలో దొంగలించిన సోలార్ పరికరాలు

పోలీసులు దృష్టి సారించాలి

వ్యవసాయ పొలాల్లో జరుగుతున్న దొంగతనాలపై పోలీసులు దృష్టి సారించాలి. వ్యవసాయ, సోలార్ పరికరాలను ఎత్తుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే రాత్రి సమయంలో గస్తీ చేపట్టి అనుమానం ఉన్న వ్యక్తులను విచారించాలని అన్నదాలు వేడుకుంటున్నారు.



పోలీసులకు చేసిన ఫిర్యాదు

పరికరాలు మాయం



సోలార్ బ్యాటరీ, సోని కంపెనీకి చెందిన ఇన్వెటర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఉదయం వెళ్లి చూడగా.. కేవలం సోలార్ పలక మాత్రమే ఉంది. ఈపరికరాలను అప్పు చేసి మరి కోనుగోలు చేశాను. పంటలను అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి కష్టం అవుతోంది.

– సోన్‌కాంబ్లే రామారావు, రైతు, సోన్‌పెల్లి

చర్యలు తీసుకుంటాం

దొంగతనాలకు పాల్పడిన వారిని త్వరలోనే పట్టుకుంటాం. రాత్రి సమయంలో గస్తీ నిర్వహిస్తున్నాం. మండలంలో పోలీసు సిబ్బందితో పకడ్బందీగా గస్తీ నిర్వహిస్తూ.. నిఘా పెట్టాం.

– నీరేష్, ఎస్సై, సిరికొండ

కొనసాగుతున్న 'కంటివెలుగు'

సిరికొండ: కంటివెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సురేష్ కోరారు. మండలంలోని పోచంపల్లిలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. 130 మందికి కంటి పరీక్షలు చేసి, 45 మందికి కళ్లద్దాలు అందజేశారు. ఎంపీపీ పెందుర్ అమృత్ రావు, సర్పంచ్ మాడావి జయాబాయి, ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ ప్రతాప్ నాయక్, హెల్త్ అసిస్టెంట్ అశోక్, పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయిస్ భవన్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. రిటైర్డు ఉద్యోగులతో పాటు వారి కుటుంబసభ్యులకు వైద్యులు శిల్ప, శ్రీధర్, మౌనిక కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. పథకాన్ని పేద ప్రజలు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో శంకర్, ఏపీవో రజినీకాంత్, వైద్యులు విలాస్, రాంబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

'కుటుంబ పాలన అంతం చేద్దాం'

బోథ్: రాష్ట్రంలో కుటుంబ పాలనను అంతం చేద్దామని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మర్లపెల్లిలో 'ప్రజా గోస.. బీజేపీ భరోసా' కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ కార్యకర్త క్షేత్ర స్థాయిలో పనిచేయాలన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడె మానాజీ, మండల అధ్యక్షుడు సుభాష్ సూర్య, పిడుగు అశోక్, తుకారాం, మానాల శేఖర్, రామెల్లి భోజన్న, బోరె రవీందర్, బడాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: బీఆర్‌ఎస్ అవినీతి పాలనను ఎండగట్టాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొర్ల రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని సుధాకర్ యాదవ్ అధ్యక్షతన ప్రజాగోస.. బీజేపీ భరోసా నిర్వహించారు. నాయకులు ఆడే మానాజీ, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, మడవి ప్రకాష్, చట్ల వినిల్, నారడి లింగన్న, ఆడే సంతోష్, జాడే బలిరాం, నర్సింహులు, గాండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాకటి దశరథ్

గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయాలి

తాంసి: గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం భీంపూర్ మండలంలోని గోముత్రి గ్రామంలో శక్తి కేంద్రాల సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలతో మాట్లాడి బలోపేతంపై చర్చించారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. సమావేశంలో శక్తి కమిటీ గ్రామ అధ్యక్షుడు నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు విలాస్, అశోక్ పాల్గొన్నారు.

బేల: బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీజేపీ శక్తికేంద్రాల జిల్లా కన్వీనర్ బోయర్ విజయ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని అశోక్‌నగర్‌లో శక్తి కేంద్రం కార్నర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ రాకేష్, జిల్లా నాయకులు రత్నాకర్ రెడ్డి, మయూర్‌చంద్ర, ఠాక్రే మురళీధర్, మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, శివకుమార్, కృష్ణ; బర్కాడే రాము, పోత్రాజ్ నవీన్, బక్కన్న, జీవన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సామ సంతోష్‌రెడ్డి

కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన

ఉట్నూర్‌రూరల్: సీఎం కేసీఆర్ అసెంబ్లీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించడం హర్షనీయమని, సమగ్ర శిక్ష ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కేజీబీజీ పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. హెల్త్‌కార్డు, పేస్కేల్ వర్తింపచేయాలన్నారు. అన్ని రకాల సెలవులు, జీవిత బీమా, ఆరోగ్య బీమా సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు ధరంసింగ్, బీర్‌షావ్, వినోద్, ఇందూర్, సుకన్య, కేజీబీవీ ఎస్‌వో సావిత్రి, సుప్రజ, కవిత, ఐఆర్‌పీ రమేశ్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘం నాయకులు

పాఠశాలల సందర్శన

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని యాపల్‌గూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెక్టోరల్ అధికారి నారాయణ శుక్రవారం సందర్శించారు. ఆయా పాఠశాలలో కొనసాగుతున్న మనఊరు.. మనబడి పనులు పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన 21 అంశాలతో కూడిన సమాచారాన్ని ఐఎస్‌ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు ముజాఫర్ హుస్సేన్, తూరటి గంగన్న, తదితరులు ఉన్నారు.

'ఆరోపణలు సరికాదు'

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నపై బీజేపీ నాయకులు ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ నాయకుడు దాసరి ఆశన్న అన్నారు. శుక్రవారం కేఆర్కే కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాలనీలో నీటి సరఫరా లేని సమయంలోనూ జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. వాస్తవాలను తెలుసుకోని మాట్లాడాలన్నారు. సమావేశంలో నాయకులు చోటు, ఫరీద్, రవి, ఉజ్వల పాల్గొన్నారు.

ఫోన్ అప్పగింత

ఎదులాపురం: తలమడుడు మండలం బరంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు బస్సులో వచ్చిన రాధిక అనే ప్రయాణికురాలు ఫోన్ మరిచిపోయింది. ఇంటికి వెళ్లి చూశాక ఫోన్ కనిపించకపోయే సరికి బస్టాండ్ కంట్రోలర్‌కి సమాచారం అందించింది. దీంతో స్పందించిన కంట్రోలర్ లక్ష్మణ్ ఆమె ప్రయాణించిన బస్సులో వెతికి బాధితురాలికి ఫోన్ అప్పగించారు.

పోడుభూములకు పట్టాలివ్వాలి

కైలాస్‌నగర్: ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములపై సీఎం కేసీఆర్ అసెంబ్లీలో షరతులతో కూడిన ప్రకటన చేసి, ప్రజాప్రతినిధుల, గిరిజనుల సంతకాలతో పట్టాలు ఇస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోవ దౌలత్‌రావు, మడి సాయిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోడు భూములకు బేషరతుగా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి పోడు పట్టాలను సాధిస్తామన్నారు.

మాలీలకు ఎస్టీ హోదా తీర్మానం అభినందనీయం

ఆదిలాబాద్‌రూరల్: ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన మాలీ కులస్తులకు ఎస్టీ హోదా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యేల క్వాటర్స్‌లో శుక్రవారం ఎమ్మెల్యేలను కలవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంరావ్, సాంబన్న, విజయ్, చంద్రశేఖర్, నారాయణ, వసంతరావు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

ఎదులాపురం: పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో రామకృష్ణ సేవా సమితి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. వివేకానందుని సూక్తులు, జీవిత చరిత్ర, మహనీయుల జీవిత చరిత్ర తదితర పుస్తకాలను విక్రయించారు. పాఠశాల కరస్పాండెంట్ దేవేందర్, హెచ్ఎం విజేందర్, కోరెడ్డి లెనిన్, హన్మండ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించాలి

బోథ్: గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ తుల శ్రీనివాస్ అధ్యక్షతన బోథ్ మండల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పల్లె ప్రకృతి వనాలను, బృహత్ ప్రకృతి వనాలను అందంగా తీర్చిదిద్దాలన్నారు. వాటర్ డే నిర్వహించి మొక్కలను నీరు పోసి కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో జీవన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్

గుడుంబా అమ్మితే జైలుకే

- ఎక్సైజ్ సీఐ రాజమౌళి

సాక్షి ఎఫెక్ట్..

గుడిహత్నూర్: గుడుంబా అమ్మితే జైలుకేనని ఎక్సైజ్ సీఐ చంద్రమౌళి హెచ్చరించారు. శుక్రవారం 'సాక్షి' దినపత్రికలో గుప్పుమంటున్న గుడుంబా కథనానికి ఎక్సైజ్ అధికారులు స్పందించారు. వడ్డెర కాలనీలో అమ్మకాలు చేపడుతున్న పలు చోట్ల దాడులు నిర్వహించారు. అప్పటికే అప్రమత్తమైన విక్రయదారులు తామేమి చేయడం లేదని బుకాయించారు. సీఐ రాజమౌళి వెంటనే రవీంద్రనగర్ చేరుకొని దాడులు చేయగా.. 5 లీటర్ల గుడుంబాతో రాజేష్ అనే యువకుడు పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గుడుంబా తయారీదారులు, అమ్మేవారిపై నిఘా ఉందన్నారు. పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక కాలనీవాసులు 'సాక్షి' పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈదాడుల్లో ఏఎస్సై బలిరాం, శ్రీధర్, సంధ్య, అరుణ, గజానంద్, శ్రీరాం, బాపురావ్, మహమ్మద్ పాల్గొన్నారు.



గుడుంబాతో పట్టుపడిన రాజేశ్

'ఆదివాసీలను పట్టించుకోని ప్రభుత్వాలు'



మాట్లాడుతున్న ఆనందరావు, నాయకులు

నార్నూర్: ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలపై అటవీ అధికారులు దాడులు చేస్తున్నా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మాకి ఆనందరావు అన్నారు. శుక్రవారం మండలంలోని నాగల్‌కొండ గొండుగూడలో అధికారుల దాడిలో గాయపడిన కోవ లింబారావు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీలే లక్ష్యంగా ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. అడవినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలపై దాడులు చేయడం సరికాదన్నారు. ఆదివాసీ ఓట్లతో గెలిచిన ఎంపీ సోయం బాపురావు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు నోరు విప్పకపోవడం బాధకారమన్నారు. లింబారావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు యుసుఫ్‌ఖాన్, నాయకులు ఆడే విలాష్, సోమురే నాగోరావు, కరీంఖాన్, దేవిదాస్, మెస్రం మోతిరాం, మెస్రం మారు, రాయిసీడం యాదవ్‌రావు, కోవ రాము పాల్గొన్నారు.

కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

నేరడిగొండ: విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని జెడ్పీటీసీ అనిల్‌జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పాఠశాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు భవిష్యత్‌లో ఉన్నత విద్యనభ్యసించి అన్నిరంగాల్లో రాణించాలన్నారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల పేరుతో పాటు తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు ఉత్తమ విద్య అందించాలని ఉపాధ్యాయులను సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, వెంకటరమణ, దేవేందర్ రెడ్డి, ఏలేటి రవీందర్ రెడ్డి, మమత పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆదిలాబాద్‌రూరల్: 33 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతులు కారణంగా శనివారం బంగారుగూడ, అంకోలి, పిప్పల్‌ధరి సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారి తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈవిషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఎదులాపురం: పట్టణంలోని సీసీఐ 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ అధికారి నమ్రత ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్‌కాలనీ, తిరుపెల్లి, బ్రాహ్మణవాడ, చోటతలాబ్, జీడీసీలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని పులిమడుగు, దంతన్‌పల్లి సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ శాఖ అధికారి శ్రావణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బోథ్: మండలంలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొచ్చెర, బోథ్ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు.

సంక్షిప్త వార్తలు

సన్మానం

బోథ్: ఆదిలాబాద్ ఆర్డీవో రాథోడ్ రమేష్‌ను సొనాల, దేవుల్ నాయక్ తండా, చింతల్‌బోరి గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. సొంత గ్రామానికి వచ్చిన ఆయనను కలిసి గ్రామ సమస్యలు విన్నవించారు. కార్యక్రమంలో ఐటీడీఏ డైరెక్టర్ భూమన్న, నేతకాని మహార్ సంఘం జిల్లా అధ్యక్షుడు కాంబ్లీ భీంరావ్, లాలురాం, దేవ్‌రావ్, గణపతి, మురళి, సీతారాం పాల్గొన్నారు.

ఎదులాపురం: మనోరమ మెమోరియల్ బెస్ట్ టీబీ సూపర్‌వైజర్ అవార్డు అందుకున్న జిల్లా సూపర్‌వైజర్ ప్రమోద్‌ను శుక్రవారం జిల్లా టీబీ నివారణ అధికారి శ్రీకాంత్, ఉద్యోగులు సన్మానించారు. జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అందించిన సేవలకు రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ సూపర్‌వైజర్లను ఎంపిక చేశారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కైలాస్‌నగర్: కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాహుల్‌రాజ్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందజేసి అభినందనలను తెలిపారు. దళిత బంధు పథకాన్ని అర్హులైన నిరుపేదలకు అందించేలా చూడాలని కోరారు. ఇందులో జాతీయ ఉపాధ్యక్షుడు మోతె బారిక్‌రావు, కడ్తరపు ప్రవీణ్, సుద్దాల శివకుమార్, సుంకే రమేష్, దీపక్, సంకపాక రమేష్ పాల్గొన్నారు.

సప్తాహం ప్రారంభం

ఉట్నూర్‌రూరల్: మండలంలోని హస్నాపూర్‌లో హనుమాన్ ఆలయంలో శుక్రవారం అఖండ హరినామ సప్తాహం ప్రారంభించారు. ఈనెల 17 వరకు ప్రతిరోజు భజన, కీర్తనాలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తామని సర్పంచ్ ఉపేందర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు జ్ఞానోబా, అశోక్, రామేశ్వర్, ఆనంద్‌రావు, శ్రీరాం పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ జెండా ప్రతిష్ఠాపన

బేల: మండల కేంద్రంలోని శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి స్థలంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ప్రతిష్ఠాపన చేశారు. సర్పంచ్ ఇంద్రశేఖర్ ప్రత్యేక పూజలు చేసి, జెండా ఆవిష్కరించారు. ఎస్సై కృష్ణకుమార్, నాయకులు మీసాల స్వామి, అశోక్, కొత్తపెల్లి దశరథ్, శ్రీపాద విజయ్, రమేష్, దీపక్, కన్నోజి మహేందర్, బోగాజి సాగర్ పాల్గొన్నారు.

ఎస్‌బీఎం సేవలు అభినందనీయం

ఉట్నూర్‌రూరల్: సఫాబైతుల్ మాల్ స్వచ్ఛంద సేవ నిరుపేదలకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఉట్నూర్ సీఐ సైదారావు, ఎస్సై సుమన్ అన్నారు. శుక్రవారం నిరుపేదలకు పెన్షన్ పంపిణీ చేశారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఎం మండల నిర్వాహకులు రిజ్వాన్, ఖమ్రొద్దిన్, అహ్మద్, మాలిక్‌భాయి, అవేస్, మున్నాభాయి పాల్గొన్నారు.